అథ ద్వావింశోऽధ్యాయః

సతీ శివుల విహారము

బ్రహ్మోవాచ |

కదాచిదథ దక్షస్య తనయా జలదాగమే | కైలాసక్ష్మా భృతః ప్రాహ ప్రస్థ స్థం వృషభధ్వజమ్ || 1

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఒకనాడు వర్షర్తువు వచ్చినపుడు కైలాస పర్వతము యొక్క మైదానము నందు ఉన్న వృషభధ్వజునితో దాక్షాయణి ఇట్లు పలికె%ు (1).

సత్యువాచ |

దేవ దేవ మహాదేవ శంభో మత్ర్పాణవల్లభ | శృణు మే వచనం నాథ శ్రుత్వా తుత్కురు మానద || 2

ఘనాగమోऽయం సంప్రాప్తః కాలః పరమదుస్సహః | అనేక వర్ణమే ఘం ఘాః సంగీతాం బరదిక్చయాః || 3

వివాంతి వాతా హృదయం హారయంతీవ వేగినః | కదంబరజసా ధౌతాః పాథో బిందు వికర్షణాః || 4

మేఘానాం గర్జితైరుచ్చై ర్ధారాసారం విముంచతామ్ | విద్యుత్పతాకినాం తీవ్రః క్షుబ్ధం స్యాత్కస్య నో మనః || 5

న సూర్యో దృశ్యతే నాపి మేఘచ్చన్నో నిశాపతిః | దివాపి రాత్రి వద్భాతి విరహి వ్యసనా కరః || 6

సతి ఇట్లు పలికెను -

దేవ దేవా ! మహాదేవా ! శంభో! నా ప్రాణప్రియా! నాథా! నా అభిమానమును రక్షించువాడా! నామాటను విని, అట్లు చేయుము (2). మిక్కలి దుస్సహమగు వర్షర్తువు ఇదిగో ఆరంభ##మైనది. అనేక వర్ణముల మేఘముల గుంపులు గర్జనలతో దిక్కులను, ఆకాశమును నింపుచున్నవి (3). వేగము గల గాలులు కదంబ పుష్పముల రేణువులను ఎగుర గొట్టుచూ, నీటి బిందువులను ఆకర్షించుచూ, హృదయమునకు భయము కలుగునట్లు వీచు చున్నవి (4). కుండపోతగా జలమును వర్షిస్తూ, మెరుపు తీగలే పతాకములుగా కలిగి, తీవ్రమగు గర్జనలము చేయు ఈ మేఘములను చూచినచో, ఎవని మనస్సు అధికముగా కంగారు పడదు?(5). సూర్య చంద్రులు మేఘములచే కప్పబడి కనబడుట లేదు. వియోగము గలవారికి దుఃఖమునిచ్చే ఈ కాలములో పగలు కూడ రాత్రి వలె ఉన్నది (6).

మేఘా నైకత్ర తిష్ఠంతో ధ్వనంతి పవనేరితాః | పతంత ఇవ లోకానాం దృశ్యంతే మూర్ధ్ని శంకర || 7

వాతాహత మహా వృక్షా నర్తంత ఇవ చాంబరే | దృశ్యంతే హర భీరూణాం త్రాసదాః కాముకేప్సితాః || 8

స్నిగ్ధ నీలాంజనస్యాశు సదివౌఘస్య పృష్ఠతః | బలాకరాజీ వాత్యుచ్చైర్యమునా పృష్ఠఫేనవత్ || 9

క్ష పాక్షయేఽర్కవలయం దృశ్యతే కాలికా గతా | అంబుదావివ సందీప్త పావకో బడబాముఖః || 10

ఓ శంకరా! గాలిచే త్రోయబడే ఈ మేఘములు ఒకచోట స్థిరముగా నుండవు. గర్జించు ఈ మేఘములు మానవుల శిరస్సుపై పడునా యన్నట్లు కన్పట్టు చున్నవి (7). ఓ హరా! కాముకులచే కోరబడే మహావృక్షములు గాలిచే కొట్ట బడినవై ఆకాశముందు నాట్యము చేయుచున్నవా యన్నట్లు ఉన్నవి. భయస్వభావము గల వారికి భయమును గొల్పుచున్నవి (8). దట్టని కాటుక వలె నల్లనైన మేఘ సమూహము వెనుక ఎత్తుతో కొంగల వరుస ఎగురుచూ, యమునా

నదిలోని తెల్లని నురగ వలె ప్రకాశించుచున్నది (9). నల్లని ఆకాశమునందు తెల్ల వారగనే ఉదయించే సూర్యుడు సముద్రములో మండు చున్న బడబాగ్ని వలె కన్పట్టు చున్నాడు (10).

ప్రారోహంతీహ సస్యాని మందిరప్రాంగణ   శష్వపి | కి మన్యత్ర విరూపాక్ష సస్యోద్భూతిం వదామ్యహమ్ || 11

శ్యామలై రాజతై రక్తైర్విశదోఽయం హిమాచలః | మందరాశ్రయ మేఘౌఘః పత్రైర్దుగ్ధాంబుధిర్యథా || 12

అసమ శ్రీశ్చ కుటిలం భేజే యస్యాథ కింశు కాన్ | ఉచ్చావచాన్ కలౌ లక్ష్మీ ర్గంతా సంత్యజ్య సజ్జనాన్ || 13

మందారస్తనపీలూనాం శ##బ్దేన హృషితా ముహుః | కేకాయంతే ప్రతివతే సతతం పృష్ఠ సూచకమ్ || 14

ఓ ముక్కంటీ! ఇంటి వాకిళ్ల యందు కూడా ధాన్యపు మొక్కలు మొలుచు చున్నవి. పంట చేలలో సస్యములు పెరుగు చున్నవని నేను చెప్పనేల ?(11). స్వచ్ఛమైన హిమవత్పర్వతముపై నల్లని, తెల్లని, ఎర్రని మేఘములు వాలు చుండగా, ఆ పర్వతము మందర పర్వతమునాశ్రయించిన మేఘముల గుంపులతో కూడియున్న పాల సముద్రము వలె భాసించెను (12). సౌందర్యము చాల కుటిలమైనది. ఇతర పుష్పముల నన్నిటినీ వీడి కింశుక పుష్పముల నాశ్రయించినది. ఇది కలియందు లక్ష్మీదేవి సత్పురుషులను వీడి దుష్టుల నాశ్రయించి నట్లు న్నది (13). వనములన్నింటియందు నెమళ్లు మేఘగర్జన శబ్దమును విని, చాల ఆనందించినవై కేకాధ్వనులను నిరంతరముగా చేయుచూ పింఛమును పైకెత్తి నాట్యము చేయుచున్నవి (14).

మేఘోత్సుకానాం మధురశ్చాతకానాం మనోహరః | ధారాసారశ##రైస్తాపం పేతుః ప్రతిపథోద్గతమ్ || 15

మేఘానాం పశ్య మద్దేహే దుర్నయం కరకోత్కరైః | యే ఛాదయంత్యను గతాన్ మయూరాంశ్చాతకాంస్తథా || 16

శిఖసారంగయోర్దృష్ట్వా మిత్రాదపి పరాభవమ్ | హర్షం గచ్ఛంతి గిరిశం విదూరమపి మానసమ్ || 17

ఏతస్మిన్విషమే కాలే నీడం కాకాశ్చ కోరికాః | కుర్వంతి త్వాం వినా గేహాన్ కథం శాంతి మవాప్స్యసి || 18

మహతీవాద్య నో భీతిర్మా మేఘోత్థా పినాకధృక్ | యతస్వ యస్మాద్వాసాయ మా చిరం వచనాన్మమ || 19

మేఘములను చూచి ఉల్లాసమును పొందే చాతకపక్షులకు ఈ వర్షము మధురము. ఈ కాలము మనోహరము. కాని పథికులు కుండపోత వర్షము పడు చున్ననూ వియోగతాపమును అనుభవించెదరు (15). ఈ మేఘముల పొగరును పరికించుము. ఇవి వడగళ్లతో నా దేహమును కప్పివేయు చున్నవి. నా వెంట నడచిన నెమళ్లపై, మరియు చాతకములపై వడగళ్లను వర్షించుచున్నవి (16). ఈ విషమకాలమునందు కాకులు, చకోరములు కూడ గూళ్లను కట్టుకొను చున్నవి. కాని నీవు ఇంటిని నిర్మించలేదు. నీకు శాంతి ఎట్లు లభించగలదు? (18). ఓ పినాక పాణీ! మేఘములు ఆకసములో నిండుచుండగా నాకు భయము అధికమగుచున్నది. కాన నీవు నా మాటను పాటించి ఆలస్యము లేకుండా ఇంటిని నిర్మించే ప్రయత్నమును చేయుము (19).

కైలాసే వా హిమాద్రౌ వా మహాకాశ్యా మథ క్షితౌ | తత్రోపయోగ్యం సంవాసం కురు త్వం వృషభధ్వజ || 20

ఓ వృషభధ్వజా! కైలాసమునందు గాని, హిమవత్పర్వతమునందు గాని, లేదా భూమి యందు కాశీనగరములో గాని ఉపయోగకరమైన నివాసమును నీవు నిర్మించుము (20).

బ్రహ్మోవాచ |

ఏవముక్తస్తయా శంభుర్దాక్షాయణ్యా తథాऽసకృత్ | సంజహాస చ శీర్షస్థ చంద్రరశ్మిస్మితాలయమ్ || 21

అథోవాచ సతీం దేవీం స్మిత భిన్నౌష్ఠ సంపుటః | మహాత్మా సర్వతత్త్వజ్ఞ

స్తోషయన్పరమేశ్వరః || 22

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆ దాక్షాయణి ఇట్లు అనేక పర్యాయములు చెప్పగా, శంభుడు శిరస్సుపై నున్న చంద్రుని కాంతులు చిరునవ్వు శోభను పెంచుచుండగా నవ్వెను (21). నవ్వుచే విడివడిన పెదవుల సంపుటము కలిగిన వాడు, మహాత్ముడు, సర్వతత్త్వముల నెరింగినవాడు అగు పరమేశ్వరుడు ఆమెను సంతోషపెట్టువాడై సతీదేవితో నిట్లనెను (22).

ఈశ్వర ఉవాచ |

యత్ర పీత్యై మయా కార్యో వాసస్తవ మనోహరే | మేఘాస్తత్ర న గంతారః కదాచిదపి మత్ప్రియే || 23

మేఘా నితంబపర్యంతం సంచరంతి మహీ భృతః | సదా ప్రాలేయసానోస్తు వర్షాస్వపి మనోహరే || 24

కైలాసస్య తథా దేవి పాదగాః ప్రాయశో ఘనాః | సంచరంతి న గచ్ఛంతి తత ఊర్ధ్వం కదాచన || 25

సుమేరోర్వా గిరే రూర్ధ్వం న గచ్ఛంతి బలాహకాః | జంబూ మూలం సమాసాద్య పుష్కరావర్త కాదయః || 26

ఈశ్వరుడిట్లు పలికెను -

ఓ మనోహరీ! నా ప్రియురాలా! నేను నీ కొరకై ఎచ్చోట ప్రీతితో మకామును నిర్మించెదనో, అచ్చోటకు మేఘములు ఎన్నడూ వెళ్లవు (23). ఓ మనోహరీ! మేఘములు వర్షాకాలమునందైననూ హిమవత్పర్వత సానువుల మధ్యవరకు మాత్రమే సంచరించును (24). ఓ దేవీ! అటులనే మేఘములు కైలాస పర్వతము వద్ద సాధారణముగా పాదముల వద్ద మాత్రమే ఉండును. అవి ఆపై ఎత్తులోనికి ఏనాడూ వెళ్లలేవు (25). మేఘములు మేరు పర్వతము యొక్క పై భాగమునకు వెళ్లవు. పుష్కరావర్తకాది మేఘములు మేరు పర్వతమును చుట్టియున్న ఖండములలో ఒకటి యగు జంబూఖండము యొక్క మూలము వరకు మాత్రమే వెళ్లును (26).

ఇత్యుక్తేషు గిరీంద్రేషు యస్యోపరి భ##వేద్ధితే | మనోరుచిర్నివాసాయ తమాచక్ష్వ ద్రుతం హి మే || 27

స్వేచ్ఛా విహారైస్తవ కౌతుకాని సువర్ణ పక్షానిల బృందబృందైః |

శబ్దోత్తరంగైర్మధురస్వనైసై#ః ముదోపగేయాని గిరౌ హి మోత్థే || 28

సిద్ధాంగనాస్తే రచితాసనా భుం ఇచ్ఛంతి చైవో పహృతం సకౌతుకమ్ |

స్వేచ్ఛావిహారే మణికుట్టిమే గిరౌ కుర్వంతి చేష్యంతి ఫలాది యానకైః || 29

ఇంతవరకు వర్ణించిన పర్వతములలో నీ మనస్సునకు నివాసార్థమై ఏది అభీష్టమగునో, నాకు దానిని వెను వెంటనే చెప్పుము (27). నీకు హిమవత్పర్వతమునందు యథేచ్ఛా విహారము చేయవలెననే కుతూహలము గలదా? బంగరు రెక్కలు గల పక్షులు గుంపులుగా ఎగురుచుండగా పిల్ల గాలులు అచట వీచు చుండును. మధురమగు శబ్దములను పక్షులు చేయు చుండును. వాటితో కలిసి పాటలను పాడుతూ విహరించవచ్చును (28). విమానములయందు ఉపవిష్టలైన సిద్ధాంగనలు ఈ పర్వతమునందు మణులు పొదిగిన

ప్రదేశములలో స్వేచ్ఛా విహారమును చేయగోరి భూలోకమునకు రావాలని కోరుచుందురు. వారు అచటి ఫలాదులను గోరి విమానములపై వచ్చెదరు (29).

ఫణీంద్ర కన్యా గిరి కన్యకాశ్చ యా నాగకన్యాశ్చ తురంగముఖ్యాః |

సర్వాస్తు తాస్తే సతతం సహాయతాం సమాచరిష్యం త్యనుమోదవిభ్రమైః || 30

రూపం తదేవ మతులం వదనం సుచారు దృష్ట్వాం గనా నిజవపుర్ని జకాంతి సహ్యామ్ |

హే లా నిజే వపుషి రుపగుణ   షు నిత్యం కర్తార ఇత్యాని మిషేక్షణ చారురూపాః || 31

యా మేనకా పర్వత రాజ జాయా రూపై ర్గుణైః ఖ్యాత వతీ త్రిలోకే |

సా చాపి తే తత్ర మనోనుమోదం నిత్యం కరిష్యత్యను నాథనాద్యైః || 32

నాగకన్యలు, గిరి కన్యలు, కిన్నర స్త్రీలు అందరు నీకు ఎల్లవేళలా అనుకూలముగా నున్నవారై ఆట పాటలతో నీకు సాహాయ్యము ను చేయగలరు (30). నీ ఈ సాటిలేని రూపమును, మిక్కిలి అందమైన ముఖమును చూచిన స్త్రీలు సర్దుబాటు చేసుకోదగిన తమ దేహముల కాంతిని చూచి, స్వదేహములయందు, రూపముందు సదా అనాదరమును చేయువారై, రెప్పలు వాల్చకుండగా నీ సుందరరూపమునే చూచెదరు (31). హిమవంతుని భార్య రూపములో గుణములలో ముల్లోకములయందు ప్రసిద్ధిని గాంచినది. ఆమె కూడా నిత్యము నీకు అనుకూలమగు మాటలను పలికి నీ మనస్సునకు ఉల్లాసమును కలిగించగలదు (32).

పురం హి వర్తైర్గిరిరాజవంద్యైః ప్రీతిం విచిన్వద్భి రుదారరూపా |

శిక్షా సదా తే ఖలు సోచితాపి కార్యాన్వహం ప్రీతియుతా గుణాద్యైః || 33

విచిత్రైః కోకిలాలాపమోదైః కుంజగణావృతమ్ | సదా వసంత ప్రభవం గంతుమిచ్ఛ సి కిం ప్రియే || 34

నానా బహు జలాపూర్ణ సరశ్శీత సమావృతమ్ | పద్మినీ శతశో యుక్తమచలేంద్రం హిమాలయమ్ || 35

సర్వకామప్రదైర్వృక్షైశ్శాద్వలైః కల్పసంజ్ఞకైః | సక్షణం పశ్య కుసుమాన్యథాశ్వ కరిగో వ్రజే || 36

హిమవంతుడు స్వయముగా నమస్కరించ దగిన సిద్ధులు అచట తమ దర్శనము నిచ్చి ప్రీతిని కల్గించ గలరు. ఆ పర్వతము తన వివిధ గుణములచే ప్రీతిని కల్గించుటయే గాక, నీకు యోగ్యమగు అను శాసనమును కూడ ఈయ గలదు (33). ఓ ప్రియురాలా! విచిత్రములగు కోకిలల ధ్వనులచే ఆనందమును కలుగజేయునట్టియు, ఉద్యానములతో నిండి ఉన్నట్టియు, సర్వదా వసంతకాల శోభలతో ఒప్పు ఆ నగరమును చూడగోరెదవా? (34). పర్వతరాజమగు హిమాలయమునందు వందలాది పద్మములతో బహుళమగు శీత జలముతో నిండియున్న సరస్సులు అనేకము గలవు (35). కోర్కెలనన్నిటినీ ఇచ్చే పచ్చని కల్పవృక్షములను, పుష్పములను, గుర్రములను, ఏనుగులను, ఆవుల మందలను ఉత్సాహముతో చూడుము (36).

ప్రశాంత శ్వాపదగణం మునిభిర్యతిభిర్వృతమ్ | దేవాలయం మహామాయే నానా మృగగణైర్యుతమ్ || 37

స్ఫటికస్వర్ణ వప్రాద్యై రాజతైశ్చ విరాజితమ్ | మానసాది సరోరంగై రభితః పరిశోభితమ్|| 38

హిరణ్మయై రత్న నాలైః పంకజైర్ముకులైర్వృతమ్ | శిశుమారైస్తథాऽసంఖ్యైః కచ్ఛపైర్మకరైః కరైః || 39

నిషేవితం మంజులైశ్చ తథా నీలోత్పలాదిభిః | దేవేశి తస్మాన్మౌక్తైశ్చ సర్వగంధైశ్చ కుంకుమైః || 40

ఓ మహామాయా! అచట క్రూరమృగములు కూడ ప్రశాంతముగనుండును. ఏలయన, ఆ ప్రదేశము మునులతో, యతులతో నిండియుండును (37). అచటి పర్వత సానువులు స్ఫటిక, స్వర్ణ, రజతములచే శోభిల్లును. పర్వతమంతయు మానసము ఇత్యాది సరస్సులతో ప్రకాశించును (38). అచటి పద్మముల తూడులు బంగరువి. వాటిలో మరియు మొగ్గలలో రత్నములుండును. ఆ పర్వతము శిశుమార మృగములతో, తాబేళ్లతో, మొసళ్లతో, లెక్కలేనన్ని ఏనుగులతో ప్రకాశించును (39). ఓ దేవేశీ! సుందరమగు నీలో త్పలములు, ముత్యములు, సర్వసుగంధ భరితములగు పుష్పములు, కుంకుమలు ఇత్యాదులతో ఆ పర్వతము నిండియున్నది (40).

లసద్గంధజలై శ్శుభ్రైరాపూర్ణై స్స్వచ్ఛ కాంతిభిః | శాద్వలై స్తరుణైస్తుంగై స్తీరస్థై రుపశోభితమ్ || 41

నృత్యద్భిరివ శాఖోత్రై ర్వర్జ యంతం స్వసంభవమ్ | కామదేవైస్సారసైశ్చ మత్త రథాంగ శోభితైః || 42

మధురారావిభిర్మోదకారిభిర్భ్ర మరాదిభిః | శబ్దాయమానం చ ముదా కామోద్దీపన కారకమ్ || 43

అచట సరస్సులు పరిమళ భరితములు, స్వచ్ఛములు అగు జలములతో నిండి యుండగా, సరస్తీరములు పచ్చని గడ్డితోను, ఎత్తైన వృక్షములతోను శోభిల్లెను (41). మహావృక్షములు ఎత్తైన శాఖలయందు నృత్యము చేయు చున్నట్లుండెను. ఆ శాఖలు తమ బీజములను విడుచుచుండును. మన్మథోద్దీపకములగు సారసపక్షులతో, మత్తెక్కిన చక్రవాక పక్షులతో (42), మధురమగు

శబ్దమును చేయుచూ ఆనందమును కలిగించే భ్రమరములతో నిండియున్న ఆ పర్వత ప్రదేశములు శబ్దమును చేయుచూ ఆనందమును కలిగించి, కామోద్దీపనమును కలిగించును (43).

వాసవస్య కుబేరస్యయమస్య వరుణస్య చ | అగ్నేః కోణపరాజస్య మారుతస్య పరస్య చ || 44

పురీభి శ్శోభి శిఖరం మేరో రుచ్చై స్సురాలయమ్ | రంభాశచీ మేనకాది రంభోరు గుణ సేవితమ్ || 45

కిం త్వమిచ్ఛసి సర్వేషాం పర్వతానాం హి భూభృతామ్ | సారభూతే మహారమ్యే సంవిహర్తుం మహాగిరౌ || 46

తత్ర దేవీ సఖియుతా సాప్సరో గణమండితా | నిత్యం కరిష్యతి శచీ తవ యోగ్యాం సహాయతామ్ || 47

ఇంద్ర, కుబేర, యమ, వరుణ ,అగ్ని, నిర్ ఋతి , వాయు, ఈశానుల (44) నగరములతో శోభించు శిఖరములు గలది, దేవతలకు నిలయము, రంభ, శచి, మేనక మొదలగు దేవతా స్త్రీల గణములచే సేవింపబడునది (45), భూభారమును మోయు పర్వతములన్నింటిలో శ్రేష్ఠమైనది, మిక్కిలి సుందరమైనది అగు మేరు మహాపర్వతము నందు నీవు సంచరించ గోరుచున్నావా?(46) అచట అప్సరః స్త్రీలతో మరియు చెలికత్తెలతో కూడియున్న శచీదేవి నీకు యోగ్యమగు సాహాయ్యమును నిత్యము చేయగలదు (47).

అథవా మమ కైలాసే పర్వతేంద్రే సదాశ్రయే | స్థానమిచ్ఛసి విత్తేశపురీ పరి విరాజితే || 48

గంగా జలౌఘ ప్రయతే పూర్ణ చంద్ర సమప్రభే | దరీషు సానుషు సదా బ్రహ్మ కన్యా(?) భ్యుదీరితే || 49

నానా మృగగణైర్యుక్తే పద్మాకరశతావృతే | సర్వైర్గుణైశ్చ సద్వస్తు సుమేరోరపి సుందరే || 50

స్థానేష్వేతేషు యత్రాపి తవాంతః కరణ   స్పృహా | తం ద్రుతం మే సమాచక్ష్వ వాసకర్తాస్మి తత్ర తే || 51

లేదా, సత్పురుషులకు ఆశ్రయము, కుబేరుని నగరము సమీపములో నుండి ప్రకాశించునది (48), గంగాజల ప్రవాహముచే పవిత్రమైనది, పున్నమి నాటి చంద్రుని వలె శోభిల్లునది, గుహలయందు సానువుల యందు వేదఘోషతో కూడినట్టిది (49), వివిధ మృగముల గుంపులతో కూడి యున్నది, వందలాది సరస్సులతో నిండియున్నది, గణములన్నింటిలో గొప్పది యగు మేరు పర్వతము కంటె గూడ గొప్పది, సుందరమైనది అగు నా కైలాసమునందు నివసించగోరు చుంటివా?(50), ఈ స్థానములలో నీకు దేనిపై మనసు గలదో నాకు వెంటనే చెప్పుము. నీకు నేను అచట నివాసమును ఏర్పరచెదను (51).

బ్రహ్మోవాచ |

ఇతీరితే శంకరేణ తదా దాక్షాయణీ శ##నైః | ఇదమహ మహాదేవం లక్షణం స్వప్రకాశనమ్ || 52

బ్రహ్మ ఇట్లు పలికెను -

శంకరుడిట్లు పలుకగా, అపుడు దాక్షాయణీ మహాదేవునితో తన మనస్సులోని మాటను ప్రకటించుచూ మెల్లగా ఇట్లనేను (52).

సత్యువాచ |

హిమాద్రావేవ వసితు మహమిచ్ఛే త్వయా సహ | న చిరాత్కురు సంవాసం తస్మిన్నేవ మహాగిరౌ || 53

సతి ఇట్లు పలికెను -

నేను నీతో గూడి హిమవత్పర్వతమునందు మాత్రమే నివసించగోరెదను. ఆ మహాపర్వతమునందే శీఘ్రముగా గృహమును నిర్మించుము (53).

బ్రహ్మోవాచ |

అథ తద్వాక్ష్యమా కర్ణ్య హరః పరమోహితః | హిమాద్రి శిఖరం తుంగం దాక్షాయణ్యా సమం య¸° || 54

సిద్ధాంగనా గణ యుత మగమ్యం చైవ పక్షి భిః | అగమచ్ఛి ఖరం రమ్యం సరసీవనరాజితమ్ || 55

విచిత్రరూపైః కమలైశ్శిఖరం రత్న కర్బురమ్ | బాలార్క సదృశం శంభు రాససాద సతీ సఖః || 56

స్ఫటి కాభ్రమయే తస్మిన్ శాద్వల ద్రుమరాజితే | విచిత్ర పుష్పావలిభిస్సరసోభిశ్చ సంయుతే || 57

బ్రహ్మ ఇట్లు పలికెను -

శివుడా మాటను విని మిక్కిలి మోహమును పొందివాడై దాక్షాయణితో గూడి ఎత్తైన హిమవత్పర్వత శిఖరమునకు వెళ్లెను (54). సిద్ధాంగనలచట గుంపులుగా నుండిరి. పక్షులు కూడా అచటకు వెళ్లలేవు. సుందరమైనది, సరస్సులతో వనములతో ఒప్పారునది (55), విచిత్ర రూపములు గల కమలములతో కూడియున్నది, రత్నముల విచిత్ర కాంతులతో ప్రకాశించునది, ఉదయించే సూర్యుని పోలియున్నది అగు ఆ శిఖరముపై శంభుడు సతీ దేవితో గూడి చేరెను (56). ఆ శిఖరముపై మేఘములు స్ఫటికము వలె తెల్లగ నుండెను. ఆ శిఖరము పచ్చిక బీళ్లతో, చెట్లతో, వివిధమైన రంగులు గల పుష్పములతో మరియు సరస్సులతో కూడి యుండెను (57).

ప్రఫుల్ల తరుశాఖాగ్రం గుంజద్భ్రమరసేవితమ్ | పంకేరుహైః ప్రఫుల్లైశ్చ నీలోత్పల చయైస్తథా || 58

శోభితం చక్రవాకాద్యైః కాదంబైర్హంసశంకుభిః | ప్రమత్త సారసైః క్రౌంచైః నీలచ్ఛందైశ్చ శబ్దితైః || 59

పుంస్కోకిలానాం వినదైర్మధురైర్గణ సేవితైః | తురంగవదనై స్సిద్ధై రప్సరోభిశ్చ గుహ్యకైః || 60

విద్యాధరీభిర్దేవీభిః కిన్నరీభిర్విహారితమ్ | పురంధ్రీభిః పార్వతీభిః కన్యాభిరభి సంగతమ్ || 61

చెట్లు కొమ్మల అగ్రములు పూలతో నిండి యుండెను. వాటి చుట్టూ భ్రమరములు తిరుగుతూ శబ్దము చేయు చుండెను. పద్మములు, వికసించిన నల్ల కలువలు సరస్సులలో నిండియుండెను (58). చక్రవాకములు, కలహంసలు, హంసలు, బాతులు, మదించిన సారస పక్షులు, క్రౌంచ పక్షులు, గరుడ పక్షులు ధ్వనులను చేయుచుండెను (59). మత్త కోకిలలు మధురముగా కూయుచుండెను. ప్రమథ గణములు, కిన్నరులు, సిద్ధులు, అప్సరసలు, యక్షులు (60), విద్యాధర స్త్రీలు, దేవతాస్త్రీలు, కిన్నరస్త్రీలు అచట విహరించుచుండిరి. పర్వత వాసులైన ముత్తయిదువలు, కన్యలు అచట నివసించి యుండిరి (61).

విపంచీ తాంత్రి కామత్త మృదంగ పటహస్వనైః | నృత్యద్భిరప్సరోభిశ్చ కౌతుకోత్థైశ్చ శోభితమ్ || 62

దేవికా భిర్దికాభిర్దీర్ఘింధిభిస్సు సమావృతమ్ | ప్రపుల్లకుసుమైర్నిత్యం సకుంజై రుపశోభితమ్ || 63

శైలరాజపురాభ్యర్ణే శిఖరే వృషభధ్వజః | సహ సత్యా చిరం రేమే ఏవం భూతేషు శోభనమ్ || 64

తస్మిన్ స్వర్గసమే స్థానే దివ్యమానేన శంకరః | దశవర్ష సహస్రాణి రేమే సత్యా సమం ముదా || 65

విద్వాంసులచే వీణ, మృదంగ, పటహములు వాయించబడు చుండగా, అప్సరసలు ఉత్సాహముతో నాట్యమాడు ఆ శిఖరము శోభిల్లెను (62). అచట దేవతలు నిర్మించిన దిగుడు బావులలో నీరు పరిమళభరితమై నిండుగా నుండెను. అచటి లతా గృహములు

నిత్యము వికసించిన పుష్పములతో శోభిల్లెను (63). హిమవంతుని పురమునకు సమీపరములో ఈ విధముగా శోభిల్లే శిఖరమునందు వృషభధ్వజుడు సతీదేవితో గూడి చిరకాలము రమించెను (64). స్వర్గముతో సమానమైన ఆ స్థానము నందు శంకరుడు సతీదేవితో గూడి పదివేల దివ్య సంవత్సరముల కాలము ఆ నందముతో విహరించెను (65).

స కదాచిత్తతస్థ్సా నా దన్యదాతి స్థలం హరః | కదాచిన్మేరు శిఖరం దేవీ దేవవృతం సదా || 66

ద్వీపాన్నానా తథోద్యాన వనాని వసుధాతలమ్ | గత్వా గత్వా పునస్తత్రా భ్యేత్య రేమే సతీ సుఖమ్ || 67

న జజ్ఞే స దివా న రాత్రౌ న బ్రహ్మణి తపస్సమమ్ | సత్యాం హి మనసా శంభుః ప్రీతిమేవ చకార హ || 68

ఆ శివుడు ఒకప్పుడు ఆ స్థానము నుంéడి మరియొక స్థానమునకు వెళ్లెడివాడు. సర్వదా దేవతలతో, దేవతాస్త్రీలతో సేవింపబడే మేరు శిఖరమునకు ఆయన మరియొకప్పుడు వెళ్లెను (66). సతీదేవి అనేక ద్వీపములను, ఉద్యానములను, వనములను, భూమండలమును అనేక పర్యాయములు దర్శించి, మరల అదే స్థలమునకు మరలి వచ్చి సుఖముగా రమించెను (67). శంభునకు పగలు రాత్రి భేదము ఎరుక లేకుండెను. ఆయన పరబ్రహ్మ ధ్యానమును వీడి మనస్సును సర్వదా సతియందు నిలిపి, ఆమెను ప్రేమించెను (68).

ఏవం మహాదేవ ముఖం సత్యపశ్యత్స్మ సర్వదా | మహాదేవోऽపి సర్వత్ర సదా ద్రాక్షీత్సతీ ముఖమ్ || 69

ఏవమన్యోన్య సంసర్గా దనురాగమహీరుహమ్ | వర్ధయామాసతుః కాలీశివౌ భావాంబుసేచనైః || 70

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే శివాశివ విహార వర్ణనం నామ ద్వావింశోऽధ్యాయః (22).

అదే తీరున సతీ దేవి సర్వదా మహాదేవుని ముఖమునే చూచెడిది. మహాదేవుడు కూడా అన్ని వేళలా అన్నింటియందు సతీముఖమునే దర్శించెను (69). ఈ విధముగా ఆ ఉమా పరమేశ్వరులు ఒకరితో నొకరు కలిసి యుండి ప్రేమ భావన యను జలములతో అనురాగమనే వృక్షమును వర్ధిల్ల జేసిరి (70).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీఖండలో ఉమాపరమేశ్వర విహార వర్ణనమనే ఇరువది రెండవ అధ్యాయము ముగిసినది (22).